నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 27 డిసెంబర్ 2025

పేజీలు - 08

నలుగురు బి.ఎల్.ఓ.లపై

సస్పెన్షన్ వేటు

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మేజర్న్యూస్ : విధి నిర్వహణలో అలసత్వం వహించిన నలుగురు బి.ఎల్.ఓ. లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితాల ప్రత్యేక తనిఖీ మరియు నవీకరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఎస్ఐఆర్ అంటే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియకు సంబంధించి.. జిల్లాలో చేపడుతున్న సర్వేలో విధుల్లో.. తీవ్ర అలసత్వం వహించినందులకు గాను కమలాపురం నియోజకవర్గం పరిధిలోని సి.కె.దిన్నె మండలం తాడిగాట్ల గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీగా చేస్తున్న ఎన్. శాంతమ్మ, వల్లూరు మండలం టి.జి. పల్లె గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎల్. మారుతీ, వీరపునాయుని పల్లె మండలంలోని అలిదెన గ్రామ సచివాలయంలో వెలోర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సి. శివ మహేశ్వర్ రెడ్డి, ఎన్. పాలగిరి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జి. మురళి కృష్ణలను సస్పెండ్ చేస్తూ.. జిల్లా కలెక్టర్ శుక్రవారం సాయంత్రం ఆర్డర్ కాపీలను జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితాల ప్రత్యేక తనిఖీ మరియు నవీకరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఎస్ఐఆర్ అంటే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' విధుల్లో విఫలం కావడం, నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయలేక పోవడం, అలసత్వం వంటి కారణాలతో వారిని విధుల నుండి తొలగించడమైనదన్నారు. ఎవరైనా, ఎంతటి వారైనా సరే... విధులు, బాధ్యతల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా హెచ్చరించారు.

స్టేషన్‌కు వచ్చే కేసులను సత్వరమే

పరిష్కరించాలి

డీఎస్పీ మురళి నాయక్

పులివెందుల, మేజర్న్యూస్: 2025 సంవత్సరంలో నమోదయి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని డిఎస్పి మురళి నాయక్ అన్నారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలతో శుక్రవారం డిఎస్పి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 సంవత్సరంలో సబ్ డివిజన్ పరిధిలో 90 దొంగతనాలు నమోదు కాగా వాటిలో మొత్తం 59 వేల పద్దెనిమిది వందల మూడు వందల రూపాయలు లో 57 కేసుల్లో ముద్దాయిలను కనుగొని వారి ద్వారా 36,64 350 రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు ఇందులో 60% చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేశామన్నారు అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న 31350 రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు ఇందులో 60% చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేశామన్నారు అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న ముద్దాయిల ను తెలుసుకోవడానికి పులివెందుల ట్రాఫిక్ ఆధ్వర్యంలోనీ సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి రామ్ రమేష్ శివ సుబ్రహ్మణ్యం లు తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు అదేవిధంగా దొంగతనాలకు సంబంధించి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సబ్ డివిజన్ పరిధిలో మూడు చెక్ పోస్టు ..మిగతా 4వపేజీలో

హిందూ ధర్మం గొప్పది

పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి

రాజుపాళెం,మేజర్న్యూస్: వేదాలు పురాణాల్లో చెప్పిన విధంగా భారతదేశ హిందూ ధర్మం గొప్పదని తోట్లపల్లి అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి అన్నారు శుక్రవారం రాత్రి టంగుటూరు గ్రామంలోని శ్రీ మదనగోపాల స్వామి ఆలయ ఆవరణంలో హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు. ..మిగతా 2పేజీలో

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నమ్మకాన్ని నిలబెడతా

కడప పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడిగా పాలంపల్లి జయసుబ్బారెడ్డి నియామకం

వల్లూరు, మేజర్న్యూస్ : తెలుగు దేశం పార్టీ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా పాలంపల్లి జయ సుబ్బారెడ్డిని నియమించారు, గతంలో టిడిపి ప్రభుత్వ హయాం లో మార్కెట్ యాడ్ చైర్మన్‌గా సేవ లందించిన ఆయనకు ఈ కీలక బాధ్యత అప్పగించడం పార్టీ ఆయ నపై పెట్టుకున్న నమ్మకానికి నిద ర్శనమని పేర్కొన్నారు, ఈ సంద ర్భంగా తనను కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమించినందు కు ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు పాలంపల్లి జయసుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసిం హారెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, కడప పార్లమెంట్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసేందుకు పార్టీ పరంగా ఉపాధ్యక్షులకు అప్పగిం చిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని అన్నారు, ఈ నియామకంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు..

ఎమ్మార్పీ ధరలకు మించి

ఎరువులు అమ్మితే చర్యలు

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ జెడిఏ బి. చంద్రనాయక్

వల్లూరు మేజర్న్యూస్: మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు బి.చంద్రా నాయక్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు, ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువుల అమ్మకాలు జరగాలని ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మినట్లయితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణదారులను హెచ్చరించారు, అదేవిధంగా ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ కి తరలించిన లేదా నిబంధనలను విరుద్ధంగా అధిక ధరలకు రైతులకు అమ్మిన ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని మరియు చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీలర్లను ఉద్దేశించి తెలిపారు, అదేవిధంగా వల్లూరు మండలానికి ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు 120 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేశామని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదేవిధంగా శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదుకు మించి ఎరువులు వాడరాదు అని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణాధికారి సుబ్బనరసయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

సహకార బ్యాంకు నందు రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

సహకార సొసైటీ చైర్మన్ పోలు రామ మోహన్ రెడ్డి

దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని రైతులు ప్రాథమిక సహకార సొసైటీ బ్యాంకు నందు రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకుని ప్రభుత్వం నుంచి వడ్డీ రాయితీ పొందాలని దువ్వూరు మండల ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ రామ మోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ రైతులకు ఇచ్చిన రుణాలు, రాబోవు కాలంలో ఇచ్చే రుణాల గురించి చర్చించారు. అలాగే రైతులకు రుణాలు కావాలంటే బ్యాంకు దగ్గరకు వచ్చి అధికారులతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మార్తల వెంకటేశ్వర్ రెడ్డి, బోధనపు శివకుమార్, డిసిసి బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి, సొసైటీ సీఈవో రామమోహన్, చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా, సారు కోళ్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్. మదనపల్లి కడప రహదారులు రోడ్డు ప్రమాదం మఠం యువకుని బలితీసుకుంది నరసన్న పల్లె గ్రామానికి చెందిన పెరుగు శ్రీకాంత్ యాదవ్ వృత్తిరీత్యా బెంగళూరులో పని చేస్తున్నట్టు తెలిసింది శని ఆదివారాలు సెలవు దినాలు కావడంతో భార్యా పిల్లలను చూసుకునేందుకు మటన్ వస్తున్నారు . వీరి ప్రయాణిస్తున్న టాక్సీ ఎదురుగా వస్తున్న అంబులెన్స్ ఢీకొనడంతో శ్రీకాంత్ కు తీవ్ర గాయాలయ్యాయి ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు శ్రీకాంత్ కు భార్య ఓ చిన్న పాప ఉన్నారు. శ్రీకాంత్ మరణంతో నరసన్న పల్లె గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి శ్రీకాంత్ యాదవ్ తండ్రి తిరుమలయ్య గతంలో రిపోర్టర్‌గా పనిచేస్తూ పలువురికి సుపరిచితుడు.

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన సీతా వెంకటసుబ్బయ్య

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడైన సీతా వెంకటసుబ్బయ్యను కూటమి ప్రభుత్వం పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. పార్టీ ఆవిరాపేం నుంచి సీతా వెంకటసుబ్బయ్య పార్టీలోనే కొనసాగుతూ మండలంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. పార్టీలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా క్రియాశీలకంగా పాల్గొంటూ వస్తున్నారు. ఈ సందర్భంగా సీతా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా స్థాయి పదవి రావడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,రితీష్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపి సీతా వారిని ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందించి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, పోరుమామిళ్ల మండల టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఎం బాష, ఇమామ్ హుస్సేన్, సత్యం, అతికారి రాజా పాల్గొన్నారు.

హిందూ ధర్మం గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమ్మేళనంలో ముఖ్య వక్తగా పాల్గొన్న శ్రీ విరిజానంద స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించినప్పుడు ఎన్నో ఉపనిషత్తులు వేదాలు చెప్పిన విధంగా మానవుడు సరైన మార్గంలో ముందుకు వెళ్లేందుకు దోహదపడతాయన్నారు.భారతీయసంస్కృతి ఇతరదేశాలకుఆదర్శమన్నారు ఇంకా భారతదేశ సనాతనధర్మాన్ని సంస్కృతిని తల్లిదండ్రులు రాబోయే తరం పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనాలు నిర్వహించడం హిందువులందరినీ మేల్కొల్పడమేనన్నారు అచలానంద ఆశ్రమం మాత శ్రీ విద్యా చైతన్య మాట్లాడుతూ జీవన విధానం సంస్కృతి సాంప్రదాయం ఎప్పటినుంచో భారత దేశం ఆలవాలంగా నిలుస్తుంది అన్నారు రామాయణం మహాభారతం పురాణ గాథలు ఆదర్శమన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జీ సీఈవో సుధాకర్ రెడ్డి రాజుపాళెం ఉపఖండం నిర్వహికులు చంద్ర ఓబుల్ రెడ్డి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండల కేంద్రంలో మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్, ప్రముఖ డ్రామా ఆర్టిస్ట్ యెసఫ్ , టైలర్ ఈ.యస్. మహమ్మద్ హుస్సేన్ పాల్గొని స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గారి సేవలు చిరస్మరణీయమని, ఆయన నిజాయితీ, మేధస్సు భారత రాజకీయాలకు మార్గదర్శకమని కొనియాడారు.

జనవరి 02 నుంచి వైయస్సార్ జిల్లా డిపోల నుంచి తిరువణ్ణామలై సేవలు

భక్తులు ముందస్తు బుకింగ్ చేసుకోవాలి – డిపిఒ పి.గోపాల్ రెడ్డి

కడప మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందరరేగా 03.01.2026 పౌర్ణమి రోజున అరుణాచల గిరి ప్రదక్షణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ వైయస్సార్ జిల్లా యాజమాన్యం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి తెలిపారు, ఈ ప్రత్యేక బస్సులు 02.01.2026 తేదీన వైయస్సార్ జిల్లాలోని వివిధ డిపోల నుంచి తిరువణ్ణామలై (అరుణాచలం)కు బయలుదేరనున్నాయని వివరించారు, బస్సుల వివరాలు ఇలా ఉన్నాయి కడప డిపో నుంచి 02.01.2026 న మధ్యాహ్నం 02.00 గంటలకు, రాయచోటి, పీలేరు మీదుగా బయలుదేరుతుంది.బద్వేల్ డిపో నుంచి 02.01.2026 న ఉదయం 09.00 గంటలకు, కడప, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా బయలుదేరుతుంది. మైదుకూరు డిపో నుంచి 02.01.2026 న మధ్యాహ్నం 03.00 గంటలకు, కడప, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా బయలుదేరుతుంది. ప్రొద్దుటూరు డిపో నుంచి 02.01.2026 న మధ్యాహ్నం 01.00 గంటలకు, మైదుకూరు, కడప మీదుగా బయలుదేరుతుంది. పులివెందుల డిపో నుంచి 02.01.2026 న ఉదయం 07.00 గంటలకు, రాయచోటి, పీలేరు మీదుగా బయలుదేరుతుంది. జమ్మలమడుగు డిపో నుంచి 02.01.2026 న మధ్యాహ్నం 01.00 గంటలకు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప మీదుగా బయలుదేరుతుంది. అదేవిధంగా శబరిమల వెళ్లే అయ్యప్ప స్వామి భక్తుల కోసం కూడా అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపిఒ తెలిపారు, కావున వైయస్సార్ కడప జిల్లా భక్తులు ముందస్తుగా బుకింగ్ చేసుకుని ఏపీఎస్ఆర్టీసీ కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని అరుణాచలేశ్వర స్వామి శబరిమల అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు..

నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలి

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు..

వాహనాలకు సైలెన్సులు తీసి శబ్ద కాలుష్యం చేసిన జైలుకు పంపడం ఖాయం..

బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలోని ప్రజలు యువత నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప కోరారు. సంవత్సర వేడుకల నేపథ్యంలో పట్టణంలో ప్రధాన వీధులలో పోలీస్ సిబ్బంది మద్యం సేవించి ప్రజలను ఇబ్బందుల గురి చేసే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తరని అది దృష్టిలో ఉంచుకొని యువత మద్యం సేవించి వాహనాలు నడిపే వారు పట్టుబడితే కేసులు నమోదు చేస్తాంఅని డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవ్, అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల వినియోగం, మైనర్ డ్రైవింగ్ పై కేసులు నమోదు చేస్తామని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం తాగి వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 185 కింద కేసులు బుక్ చేయబడతాయన్నారు.నేరస్థులకు జరిమానాలు మొదటి నేరానికి 10,000 లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, తదుపరి నేరాలకు రూ.15,000 లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమే లేదా రద్దు చేయబడుతుందని సూచించారు. తద్వారా వారు దేశంలో డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రు లు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదం డ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు..

క్యాట్ ఫలితాల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థి ప్రతిభ

విద్యార్థి పట్ల డైరెక్టర్ హర్షం

వేంపల్లె, మేజర్‌న్యూస్: కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్) 2025 ఫలితాల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి చెందిన విద్యార్థి సయ్యద్ మహమ్మద్ సైఫ్ 98.18 శాతం సాధించి ప్రతిభ చూపారు. దీంతో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ లు విద్యార్థిని అభినందించి, హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థి మహమ్మద్ సైఫ్ ఆర్కేవ్యాలీ క్యాంపస్ నందు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్- 4 విభాగంలో చదువుతున్నారు. అలాగే ప్రఖ్యాత ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సంస్థలో ఆ విద్యార్థి సీటు దక్కించుకోగలరని సిఎస్సి విభాగధిపతి డా.రత్నకుమారి వెల్లడించారు.

గోపవరం పంచాయతీ లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 8 లక్షల రూపాయలు, గ్రామ పంచాయతీ నిధులు 5 లక్షల రూపాయలు వెరసి మొత్తం 13 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శుక్రవారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ముందుగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, రోడ్ల నిర్మాణం అటకెక్కించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక సమస్యలున్నా అభివృద్ధి కొనసాగిస్తోందని, ప్రజలు గమనించాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ గోపవరం పంచాయతీలోనే దాదాపు 1 కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం, కాల్వల నిర్మాణం, వీధి లైట్ల ఏర్పాటు వంటి పనులు జరుగుతున్నాయని, మరిన్ని పనులకు కూడా ఎమ్మెల్యే నంద్యాల వరజరాజులరెడ్డి చొరవతో ప్రతిపాదనలు పంపామని వివరించారు. పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగ 2.0లో భాగంగా డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే నంద్యాల వరజరాజులరెడ్డి చొరవతో 16కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని, గోపవరం పంచాయతీలోనే కోటి 30 లక్షల రూపాయలతో దాదాపు 18 రకాల పనులను ఎమ్మెల్యే కలెక్టర్ ద్వారా మంజూరు చేయించారని, వీటిలో 8



పనులు ఇప్పటికే పూర్తి కాగా, మరో 10 పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, బచ్చల ప్రతాప్, ఆవుల రాజేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ ఆది, శంకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి,సు బ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, సునీల్, పంచాయతీ రాజ్ ఏఈ గణేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఖాలే, సంగమేశ్వర స్కూల్ ప్రసాద్, వెంకట సుబ్బయ్య, గౌస్, సుధాకర్, కుళ్ళు శ్రీను, తాటి శీను, గోపి, అంజి, సుబ్బారావు శెట్టి, సుబ్బారావు, మధు, పొన్నపురెడ్డి ప్రతాప్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

నేడు పురపాలక సంఘ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో సాధారణ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం శనివారం ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో అజెండాలో పేర్కొన్న అంశాలపై ప్రధానంగా చర్చ సాగుతుందని తెలిపారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు.

పూర్వ విద్యార్థులచే పది మెటీరియల్ పంపిణీ



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువ పల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో 1987-88 పది చదివిన పూర్వ విద్యార్థుల బృందం కందుల వెంకట సుబ్బారెడ్డి, కల్లూరు ప్రతాపరెడ్డి మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ప్రస్తుతం పాఠశాలలో 10 చదువుతున్న పిల్లలకు వందరోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎస్సీఆర్టీ వారిచే రూపొందించ బడ్డ సుమారు పదివేల రూపాయల విలువ చేసే ఆంగ్లం, సోషల్, గణితం, ఫిజికల్ సైన్స్ స్టడీ మెటీరియల్ ను 48 మందికీ ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదివిన పాఠశాలకు ఇతోధికంగా సహాయం చేసి ఋణం తీర్చుకోవాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలకు సహాయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేస్తున్నట్లు వారు తెలిపారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుని శెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిల్లలు ఈ మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కృష్ణారెడ్డి, బాలరాజరెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకట సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, పుష్పలత, తిరుమల కొండయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్,బ్యూటీషియన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఇందిరా మహిళా మండలి అధ్యక్షురాలు వైఎస్ భారతి రెడ్డి

కడప టౌన్, మేజర్‌న్యూస్: మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కళంకారీ, బ్యూటీషియన్ కోర్సులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఇందిరా మహిళా మండలి అధ్యక్షురాలు వైఎస్ భారతి రెడ్డి, కార్యదర్శి కె. రాజేశ్వరమ్మ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.కడప నగరంలోని పుట్లంపల్లి,రిమ్స్ రోడ్డులో శిల్పారామం కళ్యాణ మండపం ప్రక్కన ఉన్న ఇందిరా మహిళా మండలి ప్రాంగణంలో మహిళలకు వివిధ రకాల శిక్షణలకు శ్రీకారం చుట్టామని వారు తెలిపారు. ఇప్పటికే ఇందిరా మహిళా మండలి ద్వారా వేలాదిమంది మహిళలకు ఉచిత శిక్షణలు ఇవ్వడంతో పాటు వారు ఆర్థికంగా నిలబడేలా విశేష కృషి చేశామని తెలిపారు. కొంతమందికి జీవనోపాధి నిమిత్తం వ్యాపారాలు పెట్టించామని చెప్పారు.కొందరికి జీవాలు,పాడి పశువులు పంపిణీ చేశామని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ ఉచిత శిక్షణలను కడప నగర పరిసర ప్రాంత మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిక్షణా కాలం వ్యవధి మూడు నెలలు ఉంటుందన్నారు.18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న మహిళలు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. శిక్షణా నంతరం మహిళలకు సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు తమ ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు పుట్లంపల్లిలోని ఇందిరా మహిళా మండలి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.ఇతర వివరాలకు 8897756577, 7075525100 అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

ఇందిరానగర్‌లో ఘనంగా "కరంటోళ్ల జన బాట" కార్యక్రమం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి, ఐఏఎస్ ఇటీవల ప్రారంభించిన "కరంటోళ్ల జన బాట" కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఈ రోజు చింతకొమ్మదిన్నె మండలం, రిమ్స్ సెక్షన్ పరిధిలోని ఇందిరానగర్ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప ఆపరేషన్ డివిజన్ గౌరవ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ హరి సేవ్యా నాయక్ పాల్గొని, అక్కడి వినియోగదారుల విద్యుత్ సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ ప్రత్యేక కార్యక్రమం ఉద్దేశ్యం, ప్రయోజనాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "కరంటోళ్ల జన బాట" కార్యక్రమం ప్రతి వారం మంగళవారం మరియు శుక్రవారం ఆయా మండలాల పరిధిలో ఒక్కో గ్రామం చొప్పున నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులు తమకు ఎదురయ్యే విద్యుత్ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, త్వరితగతిన పరిష్కారం పొందవచ్చని వివరించారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా గ్రామ పరిధిలోని చుట్టుపక్కల ఉన్న 11 కేవీ లైన్లు, ఎల్‌టీ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఇంటిని సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఏఈఈ రామకృష్ణతో పాటు సిబ్బంది మౌల, రామకృష్ణ, సుబ్బరాయుడు, అల్లికార్జున, శివ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు.

ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ రాముడు

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీలో కమిషనర్ రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక పార్నపల్లి బస్టాండ్ నందు గల కిరాణా షాపుల నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వాడినా మరియు అమ్మినా అంగళ్ల యొక్క లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుం విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దాయనను కలిసిన జిల్లా నూతన సారథులు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : జిల్లాలో పెద్దాయనగా పేరుగాంచిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు చడిపిరాళ్ళ భూపేష్ రెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎస్ జాబీవుల్లాలు మండలంలోని రాధా నగర్‌లో ఎమ్మెల్యే స్వగృహం నందు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో రాబోయే పంచాయితీ, మునిసిపల్ ఎన్నికలలో పార్టీని ప్రతిష్టంగా తీసుకుపోయి భారీగా విజయాలు సాధించాలని తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. కొత్తగా జిల్లా కమిటీలో వచ్చిన వారందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మన్మోహన్ సింగ్ చరితార్థుడు, ఆర్థిక మాంత్రికుడు

- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ డా.మన్మోహన్ సింగ్ చరితార్థుడు, ఆర్థిక మాంత్రికుడని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్బిఐ గవర్నర్, యూజీసి ఛైర్మన్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, ఆర్థిక, ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి సేవలు అందించారన్నారు. ఉపాధిహామీ, విద్యాహక్కు, సమాచారహక్కు, గృహహింస నిరోధక చట్టాలు, ఆధార్ కార్డుల ప్రవేశపెట్టడం ఎన్నో చారిత్రాత్మక చట్టాలు ఆయన పాలనలో అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ సూత్రాలతో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించిన ఆర్థిక మాంత్రికుడని కొనియాడారు. మన్మోహన్ సింగ్ కీ భారతరత్న ప్రదానం చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీని విజయవంతం చేయండి

పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో శనివారం నిర్వహించే హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా చూడాలన్నారు. పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామం శివాలయం నుంచి అంబకపల్లి రోడ్డులో ఉన్న ఆంజనేయస్వామి గుడి వరకు అలాగే గ్రామంలోని పురవీధులలో హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సమ్మేళన కార్యక్రమానికి తరలివచ్చే ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు ఉదయం 8:30కు ర్యాలీ ప్రారంభమవుతుందని ఎర్రబల్లి కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాలనుంచే కాక పులివెందుల ప్రాంతంలోని హిందూ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు

నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్

పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం...డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు

కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరిక

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలో నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని, మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేస్తామన్నారు. నేరస్థులకు జరిమానాలు మొదటి నేరానికి 10,000 లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, తదుపరి నేరాలకు రూ.15,000 లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమే లేదా రద్దు చేయబడుతుందని సూచించారు. తద్వారా వారు దేశంలో డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే భారతీయ న్యాయ సంహిత(ఇండియన్ పెనాల్టీ కోడ్)లోని సెక్షన్ 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని ట్రాఫిక్ సి.ఐ వెల్లడించారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు.

డా: చక్రవరం శశికాంత్ మృతికి రెడ్యం సంతాపం

చిన్న వయసులో మరణించడం అత్యంత బాధాకరం

మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు తొలి మున్సిపల్ చైర్మన్ డా.చక్రవరం రంగసింహ కుమారుడు జనరల్ సర్జన్ డాఎచక్రవరం శశికాంత్(52) గుండె జబ్బుతో గురువారం మరణించారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఉదయం మైదుకూరు పట్టణంలోని వారి స్వగృహంలో డాఎచక్రవరం శశికాంత్ మృతదేహంపై పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తపరిచారు. డాఎశశికాంత్ తల్లి డాఎభారతీదేవి, భార్య డాఎసెల్వ,కుమార్తె ప్రకృతి, తమ్ముడు చక్రవరం విద్యాసాగర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని రెడ్యం భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ తండ్రి డా.రంగ సింహ చనిపోయి నెల రోజులు కాకమునుపే కుమారుడు, డాఎశశికాంత్ చిన్న వయసులో మరణించడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. తండ్రి డాఎరంగ సింహ చనిపోయిన సమయంలో డా.శశికాంత్ తో చాలా సేపు మాట్లాడి ధైర్యం చెప్పనన్నారు. అంతలోనే డా.శశికాంత్ మరణించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. చక్రవరం కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, స్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.

ఘనంగా కలసపాడు మండలంలో సిపిఐ వార్షికోత్సవలు

భారత గడ్డపై సిపిఐ కి100 సంవత్సరాలు

కలసపాడు మేజర్‌న్యూస్ : ఎన్నెన్నో పోరాటాలు. ఎంతమంది ప్రాణ త్యాగాలు సిపిఐ ఎర్ర జండాకు సాధ్యం . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటితం కలసపాడు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవ. సందర్భంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ పాలక ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కలసపాడు మండలం సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ అరుణ పద్దాకాన్ని ఎగర వేసుకొని, భారతదేశ వ్యాప్తంగా 100 సంవత్సరాల ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు చేసిందని అమరవీరుల స్ఫూర్తిగా రానున్న కాలంలో ఈ ప్రాంత అభివృద్ధికి సిపిఐ కృషి చేస్తుందనిఅన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనిపిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల్ని ప్రతిఘటించాలని వారన్నారు కలసపాడు మండలం లో అనేక ప్రభుత్వ భూములు అన్యకాంతమైపోయి పేదవాడికి రెండెకరాల బంజర భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలన్నా ప్రభుత్వాలకు ప్రభుత్వ భూమి కనబడకుండా ఆక్రమణదారుల చేతుల్లో వెళ్ళిపోతున్నాయి. అలాగే వారికి వత్తాసుగా రెవెన్యూ అండగా ఉండడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వం, అధికారులు చొరవ చేసి పేదవాడికి జానెడు జాగా, కుటుంబం బ్రతికేందుకు రెండు ఎకరాల బంజర భూమి కేటాయించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రమణారెడ్డి, దేవయ్య, మౌలాలి, మల్లికార్జున్ రెడ్డి, ఓబులమ్మ, భాష, అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

వానరులకు సైతం తప్పని ఆకలి కేకలు

పాల ప్యాకెట్ తో దప్పిగా తీర్చుకున్న వానరం



పులివెందుల మేజర్‌న్యూస్: ప్రస్తుత కాలంలో మనుషులకే కాదు జీవరాశులకు కూడా ఆకలి కేకలు తప్పడం లేదు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ రమణప్ప సత్రం స్కూల్ సమీపంలో ఒక వానరం ఆకలి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంది. పక్కనే ఉన్న జ్యూస్ దుకాణంలో పాల ప్యాకెట్ దొరకడంతో అమ్మయ్య వాళ్ళ ప్యాకెట్ తో అయినా దత్తగా తీర్చుకుందాం అంటూ పాలన సేవిస్తూ వానరం దప్పిక తీర్చుకోండి ఈ దృశ్యాన్ని సూర్య కెమెరా క్లిక్ మని పిలిచింది.

సూర్య www.suryaa.com
శనివారం 27 డిసెంబర్ 2025

వంగవీటి రంగా సేవలు మరువలేనివి

పులివెందుల మేజర్‌న్యూస్: దివంగత నేత వంగవీటి రంగా సేవలు మరువలేనివి శ్రామిక వర్గాల ఆశాజ్యోతి గా నిలిచారని గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ తెలిపారు రంగా చిత్ర పటానికి పూల మాల వేసి వంగవీటి రంగా వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వీరనారాయణ అంధుల ఆశ్రమంలో అనాధ మహిళలకు స్వీట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు తెలుసుకుంటూ వారి కష్టాల్లో ఒకడిగా ఎప్పుడు వెన్నంటిన ప్రజా నాయకుడు వంగవీటి రంగా అని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్ రాచనేని ఆంజనేయులు ఆశ్రమ నిర్వాహకులు రామమోహన్ పాల్గొన్నారు.

టిడిపి అధ్యక్షునికీ ఘన సన్మానం

టిడిపి సీనియర్ నేత దేశం సుబ్బారెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని, ఆ పార్టీ సీనియర్ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి ఘనంగా సన్మానించారు. ఆ మేరకు భూపేష్ ని కలిసి శాలువ కప్పి, అధ్యక్ష పదవిపై శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డి అధ్యక్షతన గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేస్తామని, టిడిపి విజయ ఢంకా మోగిస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమమే దిశగా కూటమి పాలన కొనసాగుతుందని వెల్లడించారు.

మీనాక్షి దేవిగా వాసవిమాత దర్శనం

- ధనుర్మాసం విశేష పూజలు

వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత భక్తులకు మీనాక్షి దేవిగా దర్శనమిచ్చారు. శుక్రవారం ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ధనుర్మాసం విశేష పూజలు నిర్వహించారు. మూల విరాట్ అమ్మవారిని పసుపు కుంకుమతో అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. అలాగే పల్లకిలో వాసవిమాతను ప్రాకారోత్సవం చేశారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్ర నామావలి, అష్టోత్రాలు పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సిజిసి అవార్డుహిత రమణారెడ్డిని అభినందించిన కడప జిల్లా ఎస్పీ

కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం కొండపేట గ్రామానికి చెందిన పాలకోనను నారాయణరెడ్డి కుమారుడు నావి ఉద్యోగి రమణారెడ్డి వారి సిబ్బందితో సాహసపేతంగా పాకిస్తాన్ సముద్ర జలాల్లో చిక్కుకున్న మన దేశ జాలర్లను రక్షించాడు. దానిని గుర్తించి భారత ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిజిసి మెడలను బహుకరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ రమణారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. తెలుగు రాష్ట్రాల్లో కడప జిల్లా నుండి ఏకైక వ్యక్తిగా గుర్తింపు పొందడం సంతోషకరమన్నారు. ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని సూచించారు.. ఆయనతోపాటు తన తండ్రి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రేపు గుడిపాడులో హిందూ సమ్మేళనం

గుడిపాడు ఉప మండలం ఆహ్వాన కమిటీ

దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో రేపు ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుడిపాడు ఉప మండల ఆహ్వాన కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మీయ హిందూ బంధూ, “ సంఘోశక్తిః కలౌయుగే” ఈ కలియుగంలో సంఘటన శక్తిదే అంతియ విజయం. ఈ సంఘటన (వికమత్యం) నిర్మాణం కోసం ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం ప్రతి ఒక్కరిలోను జాతీయ భావాలను నిర్మాణం చేస్తూ హిందూ సమాజాన్ని జాగృతం చేయడం కోసం అనేక సంవత్సరాల నుండి నిరంతరం సంఘం పని చేస్తుంది. ఆర్ఎస్ఎస్ నేడు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించాలని” హిందూ సమ్మేళన నిర్వాహక సమితి” తలపెట్టింది. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం నిర్వహించనున్న ఈ సమ్మేళనం రేపు ఆదివారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో హిందుత్వ వాతావరణం నిర్మాణం చేయడం, మతం మార్పిడులకు అడ్డుకట్ట వేయడం, మనమంతా హిందువులం అనే భావన నిర్మాణం చేయడం, మన దేవాలయ వ్యవస్థను కాపాడుకోవడం, సమాజంలో సామాజిక సామరస్యతను నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం మనందరి బాధ్యత. ఇదే ఈ హిందు సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. మన గుడిపాడు ఉప మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి వందలాది మంది కుటుంబాలతో మరియు బంధుమిత్రులతో పాల్గొనేలా ప్రయత్నం చేద్దాం. మన హిందూ ఐక్యతను సాధిద్దాం. ఈనెల 28 ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు గ్రామంలోని శ్రీ కొత్త రామాలయం, గుడిపాడు. ఆధ్య ప్రసంగము : శ్రీశ్రీశ్రీ విద్యా చైతన్యానంద మాతాజీ, శ్రీ అచలానంద ఆశ్రమం, తోట్లపల్లె, బ్రహ్మంగారిమఠం. కార్యక్రమ అధ్యక్షులు : మార్తల నారాయణరెడ్డి ప్రధాన వక్త, ఉల్లి బాల రంగయ్య, జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ ప్రసంగిస్తున్నట్లు కమిటీ సభ్యులు. కావున మండలంలోని ప్రజలందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి ఎనలేని కృషి

- జనసేన నేత దాసరి రవిశంకర్

వేంపల్లె మేజర్‌న్యూస్: పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి మోహన్ రంగా ఎనలేని కృషి చేశారని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ కొనియాడారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులతో కలిసి వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పేద ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి, ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుడు వంగవీటి రంగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, చెన్నక్రిషా?రెడ్డి, నారాయణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కలసపాడు మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం కలసపాడు మండలానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముగ్గురికి126600 రావడం జరిగిందిముగ్గురికి 1, మాదిరాజు శ్రీలక్ష్మి20600 కలసపాడు ,2) పోకల చిన్న సుబ్బయ్య70000 చింతల పల్లె, 3) ఏకపత్తుని విజయలక్ష్మి 36000 లింగారెడ్డి పల్లెసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండలం , కలసపాడు టిడిపి గ్రామ కమిటీ చైర్మన్ , బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి అప్పర్ సాగిలేరు ప్రాజెక్టు చైర్మన్ పట్టాభి రెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్‌కు వచ్చే కేసులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల మండల పరిధిలోని కన్నం పల్లి లింగాల మండలం పార్నపల్లి అద్దాలమర్రి మూడు చోట్ల చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇతర జిల్లాల నుంచి పులివెందులకు రాకపోకలు సాగించే వారిపై 24 గంటలు నిఘా ఉంచి వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయో వాటిని గుర్తించి ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకొని ప్రమాదాలు నివారించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సిఐలు సీతారాం రెడ్డి రమణ నరసింహులు హాజీవళి ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మొండివైఖరి మార్చుకోవాలి

వైకాపా సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. తవ్వా వెంకటయ్య

కడప టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరి మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తవ్వా వెంకటయ్య కోరారు. శనివారం కడపలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలను పిపిపి విధానంలో ప్రైవేటు యాజమాన్యాలకు కట్టబెట్టటాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తమ పార్టీ ఇప్పటికే పిపిపి విధానానికి వ్యతిరేకంగా ప్రజల పక్షం పోరాడి కోటికి పైగా సంతకాలతో గవర్నర్ కు వినతి పత్రం సమర్పించారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం తన మొండి వైఖరితో పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలలో చెలగాటం ఆడుకోవడానికి కంకణం కట్టుకుందన్నారు. ప్రజలు ఎన్ని విధాలుగా పిపిపి విధానాన్ని వ్యతిరేకించినా కూటమి ప్రభుత్వం తన ధోరణి మాత్రం మార్చుకోకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. మొన్నకు మొన్న ప్రభుత్వం పిపిపి విధానానికి ప్రైవేట్ యాజమాన్యాలను టెండర్లకు ఆహ్వానిస్తే కేవలం ఒక్కరు మాత్రమే టెండర్ వేశారని దీనిబట్టి ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి,తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణం ప్రజలకు మేలు చేయడం కోసం మెడికల్ కళాశాలలను పొందిన ప్రైవేటు యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామనే మాటకు ప్రైవేట్ యాజమాన్యాలు సైతం ఆలోచిస్తున్నాయని చెప్పారు. ఇప్పటికైనా పిపిపి విధానాన్ని ప్రభుత్వం మానుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలు ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందన్నారు. పేద,మధ్యతరగతి ప్రజల ఆగ్రహానికి గురికాకుండా తక్షణమే ప్రభుత్వం పిపిపి విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టైలింగ్ పాండ్ ఎత్తు పెంచకుండా చర్యలు తీసుకోండి

ఆర్డీవోకు కేకే కొట్టాల గ్రామ ప్రజలు వినతి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలం కొట్టాల గ్రామ సమీపంలో టైలింగ్ పాండ్ సమస్య గురించి ఎత్తు పెంచకుండా ఉండాలని కొట్టాల గ్రామ ప్రజలు శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ చిన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ సమక్షంలో జరిగిన సమావేశంలో కూడా టైలింగ్ పాండ్ మరమ్మతులకు సంబంధించి 30 లక్షల రూపాయలు పనిచేయాలని చెప్పడం జరిగింది కలెక్టర్ కూడా గ్రామ ప్రజల పక్షాన ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది పనులు ఎత్తు చేయమని కూడా హామీ ఇచ్చారు. కానీ అధికారులు టైలింగ్ పాండ్ మరమ్మత్తుల పేరుతో ఎత్తు పెంచే పనులు పూర్తిగా మొదలుపెట్టారు ఇది గమనించిన కేకే కొట్టాల గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నామని వారు తెలిపారు టైలింగ్ పాండ్ ఎత్తు కాంటన్ లెవెల్ 380 మీటర్లు పూర్తిగా రిచ్ కావడం జరిగిందన్నారు. ఏఈఆర్బి నాన్స్ ప్రకారం టైలింగ్ పాండ్ ఎత్తు 380 మీటర్లు కాంటు లెవెల్ పూర్తిస్థాయి ఎత్తు నాలుగు సంవత్సరాలు క్రితమే నిర్మించడం జరిగిందన్నారు ప్రస్తుతం కాంటు లెవెల్ 380 మీటర్లు రీచ్ అయినందున ఎత్తు పెంచేందుకు యు సీఐఎల్ అధికారులు అనుమతులు ఇవ్వలేదన్నారు కలెక్టర్ కూడా యు సి ఐ ల్ వారికి రిపేర్లు మాత్రమే చేసుకోమని ఏ ఈ ఆర్ బి వారు అనుమతులు లేకుండా ఎత్తు పెంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కలెక్టర్ ఆదేశాల ప్రకారం పని చేయించాలని రైతులు కోరుతున్నామన్నారు రైతులు పక్షాన టైలింగ్ పాండ్ వచ్చి అక్కడ జరుగుతున్న వాస్తవాలు తెలుసుకొని కలెక్టర్ చెప్పిన విధంగా మరమ్మతులు పనులు మాత్రమే చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కేకే కొట్టాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్టేషన్‌కు వచ్చే కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టండి

పులివెందుల మేజర్‌న్యూస్: 2025 సంవత్సరంలో నమోదయి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని డిఎస్పి మురళి నాయక్ అన్నారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలతో శుక్రవారం డిఎస్పి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 సంవత్సరంలో సబ్ డివిజన్ పరిధిలో 90 దొంగతనాలు నమోదు కాగా వాటిలో మొత్తం 59 వేల పద్దెనిమిది వందల మూడు వందల రూపాయలు లో 57 కేసుల్లో ముద్దాయిలను కనుగొని వారి ద్వారా 36,64 350 రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు ఇందులో 60% చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేశామన్నారు అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న 31350 రూపాయలు రికవరీ చేయడం జరిగిందన్నారు ఇందులో 60% చోరీ జరిగిన సొమ్మును రికవరీ చేశామన్నారు అదేవిధంగా ఇంకా పెండింగ్లో ఉన్న ముద్దాయిల ను తెలుసుకోవడానికి పులివెందుల ట్రాఫిక్ ఆధ్వర్యంలోనీ సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి రామ్ రమేష్ శివ సుబ్రహ్మణ్యం లు తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు అదేవిధంగా దొంగతనాలకు సంబంధించి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సబ్ డివిజన్ పరిధిలో మూడు చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల మండల పరిధిలోని కన్నంపల్లి లింగాల మండలం పార్నపల్లి అద్దాలమర్రి మూడు చోట్ల చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇతర జిల్లాల నుంచి పులివెందులకు రాకపోకలు సాగించే వారిపై 24 గంటలు నిఘా ఉంచి వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయో వాటిని గుర్తించి ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకొని ప్రమాదాలు నివారించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సిఐలు సీతారాం రెడ్డి రమణ నరసింహులు హాజీవళి ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకు మించి ఎరువులు అమ్మరాదు

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన - వ్యవసాయ శాఖ జెడిఏ బి. చంద్ర నాయక్..

వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు బి.చంద్రా నాయక్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు, ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణదారులు ప్రభుత్వం నిర?యించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువుల అమ్మకాలు జరగాలని ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మినట్లయితే చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణదారులను హెచ్చరించారు, అదేవిధంగా ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ కి తరలించిన లేదా నిబంధనలను విరుద్ధంగా అధిక ధరలకు రైతులకు అమ్మిన ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని మరియు చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీలర్లను ఉద్దేశించి తెలిపారు, అదేవిధంగా వల్లూరు మండలానికి ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు 120 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేశామని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదేవిధంగా శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదుకు మించి ఎరువులు వాడరాదు అని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణాధికారి సుబ్బనరసయ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే వరజరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని ఎమ్మెల్యే నంద్యాల వరజరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి పలు సమస్యలపై నేరుగా వినతులు స్వీకరించి వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు వారివారి సమస్యలను ప్రజా దర్బార్ లో పరిష్కరించుకోవాలని వివరించారు.

ప్రతి ఒక్కరూ హరినామ స్మరణ చేయాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ హరినామ స్మరణ చేయాలని ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు శ్రీల రాధేశ్యామానంద స్వామీ మహారాజ్ సూచించారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ కేంద్రంలో భగవద్గీత శ్రీకృష?ని పై ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరినామం జపించడం వల్ల ఆనందంగా జీవించచ్చన్నారు. భక్తిలేకపోవడం వలనే నేడు సమాజంలో అశాంతి, ఆందోళన, చెడు వ్యసనాలు, మోసపూరిత సంబంధాలు, అజ్ఞానంతో సతమతమవుతూ అరాచకం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఇస్కాన్ మాత్రమే కులమతాలకు అతీతంగా పేద, ధనిక, స్త్రీపురుష బేధభావం లేకుండా ఆనందంగా జీవించడానికి కావాల్సిన ఆశ్రయం కల్పిస్తోందన్నారు. అనంతరం ఇస్కాన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అలాగే ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇస్కాన్ నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనందమయ జీవితానికి అవసరమైన కొటేషన్స్ క్యాలెండరులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు. భక్తులు పాల్గొన్నారు.

క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా క్రికెట్ పోటీలు

కాశినాయన మేజర్ న్యూస్.. అవధూత కాశి నాయన మండలంలోని వరికుంట్ల గ్రామంలో నూతన సంవత్సర సందర్భంగా వరికుంట్ల విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ జయరాజ్ ఆధ్వర్యంలో వరికుంట్ల, బాలాయపల్లె , నాయన పల్లె ,ఆకుల నారాయణ పల్లె గ్రామంలో ఉన్న యువకులకు క్రికెట్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ నాలుగు గ్రామాల నుండి వచ్చిన యువకులలో వరికుంట్ల గ్రామానికి చెందిన కతోలికా క్రైస్తవ యూత్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఫాదర్ .జయరాజ్. మాట్లాడుతూ, శాంతి ప్రేమ సమాజం లో భాగంగా విచారణలో ఉన్న అన్ని గ్రామాల నుండి క్రికెట్ టీములవారు వచ్చి చక్కగా ఆడి ఘనంగా విజయవంతం చేసినందుకు విచారణ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వరికుంట్ల విచారణ గురువులు ఫాదర్ జయరాజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

శ్రీనిధి, వై..వి.యూ... మధ్య ఎం, ఓ. యు

వై. వి. యు. పెండ్లిమర్రి.. మేజర్‌న్యూస్ : పరిశోధన, నైపుణ్య అభివృద్ధి ఆహార పరిశ్రమ విద్యా సహకారాన్ని ప్రోత్సహించడానికి ప్రొద్దుటూరు శ్రీ నిధి డైరీ,, కడప యోగి వేమన విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంవొయూ)పై సంతకం చేశాయి. వైవియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, శ్రీనిధి డైరీ మేనేజింగ్ డైరెక్టర్ రేగంటి సురేష్ బాబు, ప్లాంట్ మేనేజర్ బాలయ్య లు ఒప్పందం (ఎంవొయూ)పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ మా విద్యార్థుల డైరీ ప్లాంట్ సందర్శన, ఇంటర్నెట్ షిప్, ప్రాజెక్టుల నిర్వహణ, ప్లేస్మెంట్స్ ఇవ్వడానికి శ్రీనిధి డైరీ వారు ముందుకు వచ్చారని తెలిపారు. ఇదే నేపథ్యంలో మా విశ్వవిద్యాలయ అధ్యాపకులు సాంకేతికపరమైన, నైపుణ్యతలలో, పరిశోధనలలో వారికి సహకరిస్తారని వివరించారు. మా నైపుణ్యతకు డైరీ సంస్థ మౌలిక సదుపాయాలు కలిస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మార్కెటింగ్ టీంనకు ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రొద్దుటూరులోని విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల, వై వి యు ఎంబీఏ ఫ్యాకల్టీ సేవలందిస్తారని తెలిపారు. ప్రత్యేకించి ఫుడ్ టెక్నాలజీ విభాగం క్రియాశీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహార ప్రాసెసింగ్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి, కొత్త సాంకేతికతలు, వినూత్న ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ఈ భాగస్వామ్యం లక్ష్యమని వెల్లడించారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంతో పాటూ ఆవిష్కరణ ఆధారిత వృద్ధిని ప్రోత్సహించడంలో పరస్పర సహకారంతో పనిచేస్తాయన్నారు. అధునాతన ఆహార ప్రాసెసింగ్ అలానే పాల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడంలో ఈ రెండు సంస్థలు కలసి పనిచేస్తాయని తెలిపారు. ఈ సహకారం భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఫార్మలైజేషన్ పథకం పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న చొరవలకు అనుగుణంగా ఉంటుందన్నారు.. ఈ అవగాహన ఒప్పందం ద్వారా, శ్రీనిధి డైరీ, వై వి యు సూక్ష్మ, చిన్న ఆహార ప్రాసెసింగ్ సంస్థలకు మద్దతు ఇవ్వడానికి, పాడి, ఆహార రంగాలకు సాంకేతికత ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించడానికి కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ డీన్, ప్రొఫెసర్ దాము, పిఎం–యుఎస్‌హెచ్‌ఎ కోఆర్డినేటర్ డాక్టర్ టి. చంద్రశేఖర్, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. రియాజున్నిసా, పిఎం ఉషా సాఫ్ట్ కాంపోనెంట్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వంగవీటి రంగా స్మృతి సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయల యువ సేవ సమితి ప్రారంభం

చెన్నూరు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యంగా 1980లలో విజయవాడ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ప్రముఖ నాయకుడు వంగవీటి మోహన రంగారావు (వంగవీటి రంగా) స్మృతి సందర్భంగా చెన్నూరులో శ్రీ కృష?దేవరాయల యువ సేవ సమితిని ప్రారంభించారు. కాపు సామాజిక వర్గానికి బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన వంగవీటి రంగా 1980లలో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. 1988 డిసెంబర్ 26న విజయవాడ గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం దీక్షలో ఉన్న సమయంలో ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన వంగవీటి రంగా మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడిని సృష్టించింది. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యంతో శ్రీ కృష?దేవరాయల యువ సేవ సమితిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా సమితికి అధ్యక్షులుగా గాడి భాస్కర్, కోశాధికారిగా అద్దంకి విశ్వనాథ్ వ్యవహరిస్తుండగా కాశెట్టి రెడ్డయ్య సభ్యులుగా ఉన్నారు. ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశ్యం పేద ప్రజలకు ఆకలి తీర్చడం అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలు నిర్వహించడమని తెలిపారు. శ్రీ కృష?దేవారుల యువ సేవ సమితి అధ్యక్షులు గాడి భాస్కర్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గాడి భాస్కర్,జనసేన నాయకులు అద్దంకి విశ్వనాథ్,రెడ్డయ్య, నాగమణి,సూరి,మురళి,రాజా, మీరవాలి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు సేవించి యువకుడు మృతి

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు రాజారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న సాగర్ అనే యువకుడు 19 సంవత్సరాలు గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు బంధువులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి సాగర్ తల్లిదండ్రులు ఆయన చిన్నతనంలోనే మృతి చెందారు అమ్మమ్మ అయినా కాంతమ్మ ఇంటిలో ఉంటూ బేల్దారి పనులు చేస్తూ అమ్మమ్మకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. సాగర్ అయ్యప్ప మాల ధరించి మండల దీక్ష పూర్తి చేసుకుని మూడు రోజుల క్రితమే పులివెందులకు రావడం జరిగింది. మాలలో ఉన్నప్పుడు ప్రేమ వ్యవహారం సంబంధించి సాగర్ ను గంగిరెడ్డి అనే వ్యక్తి బెదిరించించాడు. దీంతో మనస్థాపం చెంది గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో గడ్డిమంది సేవించి ఆత్మయత్నానికి పాల్పడ్డాడు. దీంతో బంధువులు గుర్తించి చికిత్స కోసం పులివెందుల సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ప్రథమ చికిత్సలు అనంతరం కడప రిమ్స్ కీ తరలించారు. రిమ్స్ లొ శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సీతారామరెడ్డి తెలిపారు

15వ ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించే ప్రయత్నం

మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను అడ్డంకులు సృష్టిస్తుందని, గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులపై ఆంక్షలు విధిస్తూ రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను అడ్డుకుంటూ నిరంకుశత్వం తో దొడ్డిదారిన మళ్లించే కుతంత్రానికి రాష్ట్ర ప్రభుత్వం తెరతీసిందని మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ లకు విడుదలైన వందల కోట్ల రూపాయలను ఆయా స్థానిక సంస్థలు అవసరాలకు ఖర్చు పెట్టనివ్వకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి స్థానిక సంస్థలకు కేంద్రం నిధులు ఇవ్వకుండా తొక్కి పెడుతుందని, తాజాగా మరో అడుగు ముందుకేసి వాటిని తాము చెప్పిన పనులకు మాత్రమే వినియోగించాలని ఆంక్షలు విధించడం ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచిందన్నారు. 2025/2026 ఆర్థిక సంవత్సరానికి 1.026 కోట్ల నిధులను, ఈ ఏడాది అక్టోబర్లో రాష్ట్రంలో స్థానిక సంస్థలకు కేంద్ర విడుదల చేసింది. నిబంధనల ప్రకారం కేంద్రం నుంచి విడుదల చేసిన పది రోజుల్లో వాటిని సంబంధిత గ్రామపంచాయతీ, మండల, పరిషత్, జిల్లా పరిషత్ ఖాతాల్లో జమ చేయాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి మూడు నెలలు అవుతున్నప్పటికీ ఆ నిధులను ఇతర అవసరాలకు వాడుకోవడం జరిగిందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఎట్టకేలకు డిసెంబర్ 18న ఆ నిధులను విడుదల చేసిననూ మరో మెలిక పెట్టి ఆ నిధులను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఖర్చు చేయవద్దని ఎంపీడీవోలకు ఆదేశించి, వాటిని తాము చెప్పిన ప్రకారమే ఖర్చు చేయాలని ఆదేశించింది. మొదటి విడత ఇచ్చిన 1.026 కోట్ల తో పాటు రానున్న మార్చి నెలాఖరులోగా రెండో విడత 1000 కోట్లు కేంద్రం నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు నిధులు రావాల్సి ఉన్నది. జగన్ హయాంలో సర్పంచుల ఆధ్వర్యంలోనే చెల్లింపులు జరిగేవని,రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు విధించలేదు అన్నారు. టిడిపి హయాంలో కేంద్ర ఆర్థిక సంఘం నిధులపై నియంత్రణను సిఎఫ్ ఎంఎస్ పరిధిలో ఉంచుకోవడంతో గ్రామ పంచాయతీలు మొక్కుబడి కార్యక్రమాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు నిధులు ఉన్న ఖర్చు చేసే అధికారం వారికి లేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

మఠం అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు-బి.పి.ప్రతాప్ రెడ్డి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ప్రసాదం పథకం (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్). ఈ పథకం లక్ష్యం తీర్థయాత్రల పునరుజ్జీవనం, మతపరమైన పర్యాటక అనుభవాన్ని మెరుగుపరచడం, మౌలిక సదుపాయాలు, రవాణా కనెక్టివిటీ, పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టడం.2014-2015 సంవత్సరంలో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ఎంపిక చేసిన 41 నగరాలు ఈ పథకం కింద అభివృద్ధి చేయబడుతున్నాయి. ప్రసాదం పథకంద్వారా బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదన పంపవలెనని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, మరియు ప్రసాదం పథకం రూపొందించిన ప్రధానమంత్రి నరేంద్రమోది కి మరియు కేంద్ర మంత్రి గజెంద్రసింగ్ షెకావత్ కు కూటమి ప్రభుత్వానికి బీజేపీ సీనియర్ నాయకుడు బి.పి. ప్రతాప్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ

వ్యవసాయ శాఖ సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్

కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. యూరియా మరియు ఇతర ఎరువులు తప్పనిసరిగా ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని, తప్పకుండా వారికి బిల్స్‌ని అందజేయాలని తెలియజేశారు. ధరల పట్టిక రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియజేశారు. యూరియా మండలంలో ఎంత నిల్వ ఉందో తప్పనిసరిగా ఎరువుల దుకాణాలలో రైతులకు తెలిసేటట్లు యూరియా నిల్వ పట్టికను బ్యానర్ ద్వారా అందుబాటులో ఉంచాలని తెలిపారు. చట్టవ్యతి రేకంగా యూరియాను అధిక ధరలకు అమ్మినా, స్టాకు ఉండి కూడా రైతులకు లేదని తెలియజేసినా, కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల దుకాణదారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ టి.ఏ. వ్యవసాయ అధికారి , నాగభూషణ్ రెడ్డి, వ్యవసాయ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

నల్లపురెడ్డి పల్లెలో బైక్ ర్యాలీ

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో శుక్రవారం హిందూ ధర్మ సమ్మేళనానికి సంఘీభావంగా గ్రామస్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం నిర్వహించే హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీకి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించినట్లు గ్రామస్తులు హిందూ ధర్మ సమ్మేళన నిర్వాహ కులు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామంలోని ఇప్పుడు వీధులతో పాటు పంచా యతీ పరిధిలోని పలు గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

ప్రజా పోరాటాలకు సమాయత్తం కావాలి

- ప్రజాప్రస్థాన స్ఫూర్తితో 101వ ఆవిర్భావ దినోత్సవం - సంపూర్ణస్వాతంత్ర్యానికి పిలుపునిచ్చింది ఏకైక పార్టీ సిపిఐ

వేంపల్లె,మేజర్‌న్యూస్: పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు సమాయత్తం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, బాదుల్లా, ప్రాంతీయ కార్యదర్శి వెంకట రాములు పిలుపు నిచ్చారు. శుక్రవారం సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ బాలుర పాఠశాల, నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆ పార్టీ జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భావించినట్లు తెలి పారు. అప్పటి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలు పునిచ్చింది ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. పేదల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసిందని, శ్రమ జీవుల సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేసిందన్నారు. అయితే ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ప్రధాని మోడీ, మహాత్మా గాంధీ పేరును సంక్షేమ పథకాల్లోంచి తీసేసి. దేశ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నీరుగార్చుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మతం, కులం, భాష, నాయకుల పేర్లతో రెచ్చగొట్టే విధంగా కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రాష్ట్ర విభజన హామీలు, ఇతరత్రావిపై రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ ప్రభుత్వం వద్ద మోకాల

డ్డడం శోచనీయం అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రోజు రోజుకు ట్రబుల్ ఇంజన్‌గా మారుతుందని ఎద్దేవా చేశారు. వచ్చే జనవరి 18న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, వీటిని విజయవం తం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, అంజనప్ప, చాంద్ బాషా, అంజీ, మల్లేష్, చక్రధర్ తదితరులు.

టిడిపి పార్లమెంట్ కార్యదర్శి ఇస్మాయిల్‌ను సన్మానించిన దువ్వూరు టిడిపి నాయకులు

దువ్వూరు, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కడప జిల్లా టిడిపి పార్లమెంట్ కార్యదర్శిగా నియమితులైన ఫరీద్ భాయ్ గారి ఇస్మాయిల్‌ని సన్మానించిన దువ్వూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు ఎల్. తాహీరు హుస్సేన్, మాజీ సర్పంచ్ చింతకుంట హుస్సేన్ షా. శుక్రవారం మైదుకూరు మం డలం వనిపెంట గ్రామంలో పార్లమెంట్ కార్యదర్శిగా ఎన్నికైన ఇస్మాయిల్ స్వగృహంలో కలిసి సన్మానించిన దువ్వూరు మండలం మైనార్టీ నాయకుడు తాహిర్ హుస్సేన్, చింతకుంట హుస్సేన్ షా, మాజీ పీహెచ్సీ చైర్మన్‌అందే శ్రీనివాసులు, చిరాకి మహబూబ్ షరీఫ్, నంద్యాల పేట ఇమామ్ తదిత రులు పాల్గొన్నారు.



రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ కేసు వెంటనే ఉపసంహరించు కోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ డిమాండ్

మైదుకూరు, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు పై అక్రమంగా బనాయించిన పిడి యాక్ట్ కేసును వెంటనే ఉపసంహరించుకొని ఆయనను విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి.శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం మైదుకూరులోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ తో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ అప్పలరాజు భూములు కోల్పోతున్న పేద రైతులు,అసైన్డ్ భూములు సాగు చేస్తున్న దళిత గిరిజన బలహీన వర్గాల వారి కోసం,ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు మత్స్యకారులు వారి ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యంగా శాంతియుత పద్ధతుల్లో పోరాడుతున్న వాడని అటువంటి ఆయనను దుర్బుద్ధితో ప్రభుత్వం అక్రమ పీడియాక్ట్ కేసు పెట్టడం దుర్మార్గమని అన్నారు. ఫార్మా కంపెనీ కార్పొరేట్ల కొమ్ము కాస్తూ వారిని సంతృప్తి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నతుందని వ్యాపారం కోసం సముద్ర తీరాన్ని పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్న వారి పట్ల ఉద్యమించటమే అప్పలరాజు తప్పా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి భూసేకరణను అడ్డుకుంటున్న వారిపై పిడియాక్ట్ ప్రయోగించమని ఆదేశించడం అన్యాయమని ఇది అయన

నిరంకుశ వైఖరినిని సూచిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశంతోనే కలెక్టర్ అప్పలరాజు నేర చరిత్రను పరిశీలించకుండానే ఆర్డర్ జారీ చేయటం రాజ్యాంగబద్ధం కాదని తెలిపారు. ఇటువంటి దుశ్చర్యలను ప్రజలు ప్రజాతంత్ర వాదులు పార్టీలు,సంఘాలు మేధావులు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న అప్పలరాజు పై చట్టవిరుద్ధంగా బనాయించిన పీడీ యాక్ట్ కేసును ఉపసంహరించి వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురయ్యా రాజశేఖర్ రెడ్డి, రవి ఇమామ్, సుధాకర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణం కోసం - పోలీస్ శాఖ కృషి

సిఐ, ఎస్ఐ ని కలిసిన - టిడిపి నేతలు - శాలువాతో ఘనంగా సన్మానం

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం సర్కిల్ సీఐగా మోహన్, వల్లూరు ఎస్సైగా శివ నాగిరెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శు క్రవారం వల్లూరు టిడిపి నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి, బొకే అందజేసి శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, ఆకుల శ్రీనివాసులు, చల్లా సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా టిడిపి నాయకులు

మాట్లాడుతూ చట్టం, శాంతి భద్రతల విషయంలో ప్రజలకు మంచిగా కలిగే విధంగా విధులు నిర్వహించాలని కోరారు, ప్రాంతంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు పోలీసు శాఖ కృషి చేయాలన్నారు, అనంతరం సీఐ మోహన్, ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు భద్రతతో పాటు చట్టసువ్యవస్థల పరిరక్షణకే లక్ష్యంగా పనిచేస్తామని ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణం కొనసాగిస్తామన్నారు